.

# ఎంసీఏ ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు

రేపల్లె రూరల్, న్యూస్‌లైన్: మెడికల్ అండ్ కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 29 నుంచి ఆగస్టు 3 వరకు విద్యార్థులను చైతన్యపరిచే పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఎంసీఏ ఉపాధ్యక్షుడు డాక్టర్ వేజళ్ల ప్రకాశరావు తెలిపారు. స్థానిక ఎంసీఏ హాలులో శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్యార్థులలో ఒత్తిడి తగ్గించేందుకు ఈ నెల 29న ఎంసీఏ హాలులో పరుచూరి శ్రీనాథ్, మధుసూదనరావు సహకారంతో సెమినార్ ఏర్పాటుచేశామన్నారు. సైకాలిస్టు డాక్టర్ ఫణిభూషణ్ పాల్గొని చదువులో ఒత్తిడి అధిగ మించి విజయం సాధించటం ఎలా... అనే అంశంపై చైతన్యపరుస్తారని తెలిపారు. ఈ నెల 30న జేఎల్బీ కళాశాలలో ఇంటర్ విద్యార్థులకు చదువు-ఇతర అంశాలపై శిక్షణ తరగతి జరుగుతుందన్నారు. ఈ నెల 31న 8 నుంచి పదో తరగతిలోపు విద్యార్థినులకు ఎంసీఏ హాలులో ఒత్తిడిని అధిగమించటం ఎలా.. అనే అంశంపై శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటుచేసినట్లు చెప్పారు. ఆగస్టు 3న పీజీ విద్యార్థులకు పట్టణంలోని ఎస్‌ఎన్‌బీటీ డిగ్రీ కళాశాలలో 'చదువు-ఇంటర్వ్యూలు-ఉద్యోగాలు' అనే అంశంపై శిక్షణ తరగతి నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో రత్నాకర బాబు, వాసుదేవరావు, సాంబశివరావు, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.